ముసలమ్మగారి పెట్లో బట్టలమడతల్లో దాచుకున్న పాతిక ముప్పై కాసుల నగలు మొత్తం పోయాయట. ఎవరో పెట్టె మారు తాళం చెవితో తీసి బంగారం కాజేశారు. ఆవిడ పాపం పెట్టెముందు కూచుని రోజల్లా తిండీ తిప్పలు లేకుండా ఏడ్చేస్తూనే వుంది. పసుపు ఎప్పుడో పోయింది. 'బంగారం యిప్పుడు పోయింది' అని గోల పెట్టిందట.

మా కోడలు మేనత్తని తనతో రమ్మని తన దగ్గరుండమని, తను చూస్తానని బతిమాలిందట.

ఈ అమ్మాయి యిప్పుడు కళ్ళనీళ్ళు పెట్టుకున్నది మేనత్త మంచితనం గురించి కాని ఆవిడకు పోయిన బంగారం గురించి కాదు. ఏడవడం దేనికి? లోకం యిలా వుందని ఏడవాలా? మనుషుల్ని మనుషులే వంచిస్తున్నారని బాధపడాలా? ఎవరికీ ఏమీ తెలీనట్లుంటారు. అందరికీ అన్నీ తెలుసు.

ఇంట్లో శుభకార్యం జరిగిన చోట యీ ఏడుపులూ మూలుగులూ ఏవిటే అని విసుక్కున్నార్ట - పెళ్ళికూతురే పెళ్ళికొడుకుని గదిలోకి లాక్కుపోయేలా వుందని పేరంటాళ్ళు నవ్వుకున్నారు.

చిల్లరదొంగతనాలు చిన్న చిన్న అపశ్రుతులకేవిగాని పెళ్ళి మా బాగా జరిగింది. బూరెలు లడ్లు అరిసెలూ అటుకులూ పంచారంతా— పెళ్ళి సరదాగా జరిగినట్లే.

మా స్వామిగారు మళ్ళీ బీరుకాయలు పట్టిస్తూ అర్ధనిమీలిత నేత్రాలతో 'మా అల్లుడు గజం మూడొందలు పెట్టి బెంజి కంపెనీ దగ్గర రెండు ప్లాట్లు కొన్నాడు తెలుసా- ఒకటి మా అమ్మాయి పేర, ఒకటి తన పేర' అన్నాడు

నేనేం మాట్లాడలా-

వాష్ బేసిన్ దగ్గరికెళ్ళి పుక్కిలించి వుమ్మేసి మొహం కడుకున్నాను. □


# The Economical Ultra-East Dry Transfer System

## Used By Artists & Designers Round the World

### How To Use Instaprint



**INSTAPRINT**

*5-4-674 Katalmandi*
*Hyderabad - 500 001*

Remove the siliconized backing paper and position the required lettering.
Press the letter onto the surface with your finger and then shade lightly over the whole letter with a ballpoint pen, or any other blunt instrument.

Carefully peel away the plastic film making sure that the transfer has been completed. Repeat until your word is complete then place the backing paper over the lettering and burnish moderately hard for film adhesion.

FEEDBACK.

We are still in the process of discovering more about the potential of this amazing product. It is not possible, however, for us to tap each and every consumer point, and invite any comments you may have on any subject that relates to graphics in general and Instaprint in particular. We can then consolidate anp information received into a storehouse of ideas which in turn would enable us to meet specific consumer needs in a preoise way.

We are particularly Interested in comments about the performance of our product, and what future products you would like to see in the market